తేది : 20-10-2020

## పత్రికా ప్రకటన

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ సెట్ - 2020

**ఏఎన్‌యు పీజీ సెట్-2020** కి సంబంధించి ఇంటర్మీడియట్ (సమాన) విద్యార్హత పొందిన విద్యార్థులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఆర్కిటెక్చర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి నూతనంగా ప్రవేశపెట్టబడిన బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కోర్సు (4 సంవత్సరాలు) కు ప్రవేశ పరీక్షను ఈ నెల అనగా అక్టోబర్ 22వ తేదీన ఉదయం 10.30 గంటలకు డాక్టర్ జి.ఎస్. రాజు యోగా సెంటర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నందు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడం జరిగింది.

అభ్యర్థులు బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కోర్సు యొక్క హాల్‌టికెట్స్‌ను అడ్మిషన్స్ కార్యాలయ వెబ్‌సైట్ (www.anudoa.in) ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించబడింది. అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యేటప్పుడు వారు హాల్‌టికెట్‌తో పాటు డ్రాయింగ్ బోర్డు, పెన్సిల్స్, ఎరేజర్స్, ఇరిలిక్స్ / వాటర్ కలర్స్ (20 మిల్లీలీటర్ల ట్యూబ్ సెట్), కలర్ ప్యాలెట్, బ్రష్‌లు, టంబ్లర్, నాప్‌కిన్ తీసుకొనిరావలెను.

**ప్రవేశ పరీక్ష తత్కాల్ ధరఖాస్తుకు అవకాశం :**

ఏఎన్‌యు పీజీ సెట్-2020 కి సంబంధించి బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కోర్సుకు ఇప్పటివరకు ధరఖాస్తు చేయని అభ్యర్థులు ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే వారు తత్కాల్ ఫీజుతో ప్రవేశ పరీక్ష సమయానికి ఒక గంట ముందుగా చేరుకొని వారి యొక్క ఇంటర్మీడియట్ కోర్సు జిరాక్స్ కాపీ లేదా ఇంటర్మీడియట్ హాల్‌టికెట్ జిరాక్స్, 1 పాస్‌పోర్ట్ సైజు ఫోటోను సమర్పించి పరీక్ష వ్రాయటానికి అనుమతి పొందవచ్చును.

ఇతర వివరములకు అడ్మిషన్స్ కార్యాలయ నంబర్లు 0863-2346138 / 171, 9440258811 / 22 లేదా ఈ మెయిల్ ఐడి : diranuadmissions@gmail.com సంప్రదించవలెను. Visit www.anudoa.in

డైరక్టర్
డి.ఓ.ఏ. ఏ.ఎన్.యు.